# బదులుగానుంచు దేనిని అంగీకరించకు

## చదువుటకు నియమించినవి #21

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు (కొనసాగింది).
- M. యెరూషలేములో: పర్ణశాలలపండుగ (కొనసాగింది).
  - 3. పండుగ తరువాత : అధికమైన ఉపదేశము (కొనసాగింది).
    - బి. చీకటి వెలుగులపై ఉపదేశము (యోహాను 8:12-59).
    - సీ. ఆత్మసంబంధ-శరీరసంబంధమైన గుడ్డితనమును గూర్చిన ఉపదేశం (యోహాను 9:1-41).
    - డి. మంచికాపరి, జీతగాళ్లను గూర్చిన ఉపదేశము (యోహాను 10:1-21).

### పరిచయం

గతపాఠంలో, యేసూ ఆయన శిష్యులూ పర్ణశాలల పండుగ కొరకు యెరూషలేము వచ్చి చేరుకున్నారు. పండుగ అనంతరం, ఉపదేశించడానికి క్రీస్తు కొన్ని దినాలు నిలిచియున్నారు. పాఠము మనకు బాగా తెలిసిన, వ్యభిచారమందు పట్టబడిన స్త్రీ సంఘటనతో అంతమయ్యింది. గత పఠనం ఎక్కడ ముగిసిందో, ఈ స్టడీ అక్కడనుండి ఆరంభమౌతుంది.

ఈ పాఠంలోని సంఘటనలను యోహాను మాత్రమే దాఖలు చేసాడు. ఈ కార్యములన్నీ యెరూషలేము, దాని చుట్టు పట్ల ఉన్న ప్రాంతాల్లోనే జరిగాయి (యోహాను 8:20, 59; 9:7). పర్ణశాలల పండుగ ముగిసిన కొద్ది సమయంలోనే ఈ సంఘటనలు సంభవించాయి.[1]

ప్రభువైన యేసుకును యెరూషలేములోని మతాధికారులకును మధ్య సంఘర్షణ అధికమౌతూ ఉంది. "మిమ్మును గూర్చి చెప్పుటకును తీర్పు తీర్చుటకు చాల సంగతులు నాకు కలవు …" అని ప్రభువు ఆ నాయకులతో అన్నారు (యోహాను 8:26). ఇక్కడనుండి, తన్నుతాను బయలు పరచుకొనడంతోపాటు, ఆయన తన శత్రువులను బయట పెడుతున్నారు. లేఖనంలోని ఈ భాగంలో ఆయనకును వారికిని మధ్యగల అనేక తారతమ్యాలను సూచిస్తూ ఉన్నారు.

| క్రీస్తు | ఆయన శత్రువులు |
|---|---|
| లోకమునకు వెలుగు (8:12) | చీకటిలో ఉన్నారు (8:12) |
| సత్యమైన తీర్పు (8:16) | శరీరమును బట్టి తీర్పు (8:15) |
| పైనుండువాడు (8:23) | క్రింది వారు (8:23) |
| లోక సంబంధుడను కాను (8:23) | లోక సంబంధులు (8:23) |
| తండ్రి: దేవుడు (8:38) | తండ్రి: అపవాది (8:44) |
| దేవుని ఎరుగును (8:55) | దేవుని ఎరుగరు (8:55) |
| సత్యవంతుడు (8:14, 40, 45, 46) | అబద్ధికులు (8:44, 55) |
| మంచి కాపరి (10:11, 14) | జీతగాళ్లు (10:12, 13) |

తన్ను గూర్చి తను చెప్పుకొనడంలో క్రీస్తు ధైర్యం వహిస్తున్నారు. "నేనే" అని యోహాను[2] దాఖలు చేసిన ఏడు ప్రతిపాదనలు పాఠ్యాంశాలలో ఉన్నాయి. నేను లోకమునకు వెలుగై యున్నాను (యోహాను 8:12; 9:5). నేను గొఱ్ఱల మంచి కాపరిని (10:11, 14).[3] "అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నా" ననేది సాహసముతో కూడిన ప్రతిపాదనది (8:58). అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నాననేది సాహసంతోకూడింది మాత్రమే కాదు; అది దానికంటె మిన్నయైనది: అది ఆయన దైవత్వాన్ని స్థాపించేదైయుంది.

ప్రభువుకును ఆనాటి మత నాయకులనబడే వారికిని మధ్య తారతమ్యాన్ని ఈ పాఠం యొక్క శీర్షిక తెలుపుతుంది. ఒక వస్తువు బాగా అమ్ముడు పోతున్నప్పుడు, మార్కెట్టులోనికి దాని అనుకరణలు ప్రవాహంలా వస్తువుంటాయి – తక్కువ రకపువే కావచ్చు. అది అలా జరిగినప్పుడు, అసలు వస్తువు తయారు చేసినవారు "బదులుగా వచ్చే దేనిని అంగీకరించకండి" అని తమ ప్రకటనలో తెలుపుతూ ఉంటారు. నేడు, లోకమునకు ఏకైక నిరీక్షణగా క్రీస్తును అనేకులు నిరాకరించి, ఆయనకు బదులు పలురకాలైన వాటిని ప్రతిపాదిస్తున్నారు. గనుక, "ప్రభువునకు బదులు దేనిని అంగీకరించవద్దనేదే" మన స్టడీ యొక్క ముఖ్య ఒత్తిడియై యుంది.

## ఏ యితర వెలుగును అంగీకరించకు

## (యోహాను 8:12-59)

మన పాఠం ఆరంభంలో, "కానుకల పెట్టె వద్ద" (20 వ.) యేసు దేవాలయములో బోధిస్తున్నారు (20, 59 వచనాలు). స్త్రీలు ఆవరణంలో[4] పదహారు బూరల ఆకారంలో ఉన్న కానుకల పెట్టెలు ఉంటాయి (మార్కు 12:41, 43; లూకా 21:1లను చూడు).[5] యూదుల మహా సభ కూడుకునే స్థలంనుండి అది దూరం కాదు.

గత పాఠంలో, పర్ణశాలల పండుగలో నీటికి సంబంధించిన ఆచార కర్మకు ప్రత్యేక రూపంలో క్రీస్తు జీవజలమును యిస్తానన్నారు. ఆయన యిప్పుడు తానే "లోకమునకు వెలుగు" నంటూ స్త్రీల ఆవరణంలో ఏర్పాటు చేయబడిన దివిటీల కాంతికి సాదృశ్యంగా

ప్రకటిస్తున్నారు.[6] "మరల యేసు – నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండునని వారితో చెప్పెను" (12 వ.). "ఎంతటి వివరణ అది – నిజమైయుండాలి లేక ఆది మనుష్యునిచే ఎన్నడూ ఉచ్చరింపబడనంత బహు మోసముతో కూడిన పలుకైనా అయ్యుండాలి" అని H. I. Hester వ్యాఖ్యానించాడు.[7]

ధైర్యముతో కూడిన యేసు పలుకులు, అతనికిని యూదుల అధికారులకును మధ్య పెద్ద వాగ్వివాదముగా మారి, ఈ అధ్యాయం చివరివరకు కొనసాగింది. ఈ తర్కము 7వ అధ్యాయంలో ఆరంభమైన వివాదమును అనుసరించింది. 5వ అధ్యాయపు సంఘర్షణవంటిదియునై యుంది.[8] అనేక గొప్ప చర్చనీయాంశాలు ఈ అధ్యాయంలో పరిచయం అయ్యాయి. ఈ చర్చ వంకలు ఒరుగులు తిరిగిన ప్రకారం మనం పోవాలంటే, స్థలం చాలదు. ముఖ్యమైన విషయాలను మాత్రం మనం చూడాలి.

### వెలుగు యొక్క సత్యము

"నీవెవరవు" అంటు యూదా మతనాయకులు యేసుతో సవాలు చేశారు. "నిన్ను గూర్చి నీవు ఏమని చెప్పుకొంటున్నావని" వారాయనను అడిగారు (8:25ఎ, 53బి). "ఏమైనా నిన్ను గూర్చి నీవేమనుకొంటున్నావు?" అని మనం నేడు ఒకని అడుగుతాం.[9] తాను ఎవరో, తన పని ఏమైయుందో ఖచ్చితంగా చెప్పడానికి క్రీస్తు వెనుకంజవేయలేదు. తాను "లోకమునకు వెలుగైయున్నట్టు" చెప్పుకొన్న సంగతిని యింతకు ముందుగా చూచాం (12ఎ). దీనికి తోడు ఆయన యిలా ప్రకటించుకొన్నారు.

... తన మాటలు సత్యమైనవని (14,16 వచనాలు)
... తాను పైనుండి వచ్చినవాడని (23ఎ)
... తాను దేవుని యొద్దనుండి[10] పంపబడినవాడని (26ఎ)
... దేవుడు తనకు నేర్పించినవే తాను బోధించాడని (26, 28 వచనాలు)
... దేవుని ఆనందింపజేసే పనులే తాను చేశానని (29ఎ).

దేవునికి యిష్టమైన కార్యములనే తానెల్లప్పుడు చేస్తున్నట్టు ఆయన చెప్పుకున్న దాన్ని బట్టి, 46వ వచనంలో ఆయన సవాలును నేను గుర్తించాలి. "నాయందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును?" "నాలో పాప దోషమున్నట్టు మీలో ఎవడైనా రుజువు చేయగలడా?" అన్నట్టు NIV అంటుంది. మనమే అలా చెప్పుకున్నట్టయితే, మనలను ఎరిగినవారు ముందుకు వచ్చి మన పాపముల పెద్ద జాబితాను యిస్తారు.[11] అయినప్పటికి, ప్రభువైన యేసుపై ఎవరూ నేరారోపణ చేయలేదు. ఆయన "పాపము లేని వాడైయున్నాడు" (హెబ్రీ. 4:15).

"నీవెవరవు?" అనే యోహాను 8:25లోని ప్రశ్నకు ప్రత్యుత్తరంగా యేసు యిలా అన్నారు,

- మీరు చంపుటకు వెదకుచున్నవాడను నేనే (37, 40 వచనాలు)

- (సిలువపై తన మరణాన్ని సూచిస్తూ) మీరు పైకెత్తేది నన్నే (28 వ.) (యోహాను 3:14; 12:32).
- పరలోకానికి ఎక్కిపోయేవాడను నేనే (ఆరోహణమును సూచిస్తూ 8:21).
- మీరు రక్షింపబడ గోరితే, మీరు విశ్వసించవలసింది నన్నే (24,[12] 30, 46).

"ఆయన యీ సంగతులను మాటలాడుచుండగా అనేకులాయనయందు విశ్వాస ముంచిరి." అని 30వ వచనం అంటుంది. వింతగా, "తనయందు విశ్వాసముంచని వారిలో" కొందరు యూదా మత పదవులలో ఉన్నవారు (31ఎ;[13] యోహాను 9:16ను ముందుగా చూడు).[14] వారిలో ఒకడు నీకొదేము (యోహాను 7:50); మరియొకడు అరిమతయియ యోసేపు (మార్కు 15:43; లూకా 23:50, 51; యోహాను 19:38); యింకా యితరులు ఉండవచ్చు (యోహాను 12:42 చూడు).

తనయందలి విశ్వాసము రహస్యంగా ఉండకూడదని, అది ప్రదర్శింపబడాలని క్రీస్తు నొక్కి పలికారు. "కాబట్టి యేసు, తనను నమ్మిన యూదులతో–మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు" అని తెలిపారు (యోహాను 8:31). "ఒకడు నా మాట గైకొనిన యెడల వాడెన్నడును మరణము పొంద డని" ఆయన నిశ్చయంగా చెప్పారు (51 వ.). కేవలం విశ్వాసమే చాలదు.

### దోషము యొక్క చీకటి

యూదా మతనాయకులు కొద్దిమంది ఆయన మాటలతో సంతుష్టి చెందినా, ఎక్కువ మంది మాత్రం అంగీకరించలేదు. ఆయన కాదు వారే వెలిగింపబడినవారని, గ్రహింపుకును, వెలుగునకును వారే మూలమై యున్నట్టును అధిక సంఖ్యాకులు నమ్మారు. వారికి (జ్ఞానము) తెలివి (14 వ.) (వివేకము) గ్రహింపులేనట్టు క్రీస్తు అనడంతో వారు మరింత మండి పడ్డారు (43 వ.). గ్రహించడంలో వారు తప్పిపోయినా పలు ఉదాహరణలు ఈ అధ్యాయంలో ఉన్నాయి.

తన తండ్రిని గూర్చి క్రీస్తు ప్రభువు మాట్లాడినప్పుడు (18 వ.), ఆయన తన పరలోకపు తండ్రిని సూచిస్తున్నాడన్న సంగతిని వారు గ్రహించినవారు కారు (19 వ.; 27వ వచనం కూడా చూడు).

"నేను వెళ్లిపోవుచున్నాను," నేను వెళ్లు చోటికి మీరు రాలేరు అని ఆయన అన్నప్పుడు (21 వ.), ఆయన పరలోకానికి వెళ్లబోతున్న సంగతిని గూర్చి వారు అర్థం చేసికోలేదు. ఆత్మహత్య చేసికొంటాడేమోనని వారు వ్యర్థంగా ఉహించారు (22 వ.).

సత్యము వారిని స్వతంత్రులుగా చేయునని ఆయన ప్రకటించినప్పుడు (32 వ.[15]) వారు అది రాజకీయమైన స్వతంత్రమైనట్టు భావించి, "–మేము అబ్రాహాము సంతానము, మేము ఎన్నడును ఎవనికిని[16] దాసులమై యుండలేదు" అని వారన్నారు (33ఎ వ.). ఆత్మ సంబంధమైన స్వాతంత్ర్యాన్ని గూర్చి – ప్రత్యేకించి పాప దోషమునుండియు దాని శక్తినుండియు స్వాతంత్ర్యాన్ని గూర్చి ఆయన మాట్లాడారు (34,[17] 36 వచనాలు).

కావలసిందంతా భౌతికమైన అబ్రాహాము సంతానమై యుండడమేననేది వారి తలంపు (33, 39, 53, 56 వచనాలు). విశ్వాసులకు తండ్రియైన ఆ మనిషి యొక్క ఆత్మ సంబంధమైన సంతానమై యుండడం ముఖ్యమన్న విషయాన్ని వారు ఏమాత్రమును గ్రహించరైరి (37, 39 వచనాలు; రోమా 2:28, 29 చూడు).

దేవుడు వారికి ఆత్మ సంబంధమైన తండ్రియన్నట్టు వారు భావించారు (41 వ.). క్రీస్తును వారు నిరాకరించడంలో, అపవాదియగు వారి తండ్రి చిత్తాన్ని తాము జరిగిస్తున్నట్టు వారు చూడలేక పోయారు (37, 38, 40, 41, 44 వచనాలు[18]).

తనయందు విశ్వాసముంచువాడు మరణం చూడడని క్రీస్తు చెప్పినప్పుడు (51 వ.), ఆయన భౌతిక మరణాన్ని గూర్చి ఆయన మాట్లాడుతున్నట్టు భావించారు (52, 53 వచనాలు). అయితే, ఆత్మసంబంధమైన మరణం క్రీస్తు మనస్సులో ఉందన్న సంగతి వారికి అర్థం కాలేదు. ఆయనయందు విశ్వాసముంచి ఆయన మాటలను గైకొనువాడు, ఈ జీవిత కాలంలో దేవునినుండి వేరుచేయబడడు సరిగదా (ఎఫెసీ. 2:1; 1 తిమోతి 5:6), ఈ జీవిత దినాలు గడిచిపోయిన పిమ్మట వారు నరకమునకు పోయేవారు కారు (రెండవ మరణం; ప్రకటన 20:14; 21:8).

అబ్రాహాము తన దినమును చూడగోరి చూచి సంతోషించినట్టు క్రీస్తు అన్నప్పుడు (56 వ.), ఆయన అర్థంలేని మాటలు పలికినట్లు వారు తలంచారు (57 వ.; 48,[19] 52; యోహాను 10:20లను చూడు), మునుపటి ఉనికిని గూర్చి క్రీస్తు మాట్లాడు తున్నాడనుకో (58 వ.; యోహాను 1:1, 2, 14; కొలస్సీ. 1:16–18).

తన శత్రువులు గ్రహించలేని అనేక సంగతులను క్రీస్తు మాట్లాడారు, అయితే ఆయన చివరి మాటలలో ఉన్న ఒక్క ప్రాథమిక విషయాన్ని వారు అర్థం చేసికొన్నట్టున్నారు: "యేసు – అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పు చున్నాననెను" (యోహాను 8:58). మండుచున్న పొదలో దేవుడు మోషేతో మాట్లాడి నప్పుడు, మోషే ఆయన పేరు ఏమని అడిగాడు. అప్పుడు మనం యిలా చదువుతాం: "అందుకు దేవుడు – నేను ఉన్నవాడను అను వాడనైయున్నానని మోషేతో చెప్పెను" (నిర్గమ. 3:14). "అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని" క్రీస్తు అన్నప్పుడు, అత్యధికంగా ఘనపరచబడిన పేర్లులలో ఒకదానిని ఆయన తనకు వర్తింపు జేసికొంటున్నారు.

క్రీస్తు మాటల్లో ఉన్న ప్రాముఖ్యతను ఆయన శ్రోతలు గ్రహించారు, కాని వారి పరపక్ష ద్వేషము ఆ మాటలను నమ్మనియ్యకుండ చేసింది. అంధకారయుతమైన వారి మనస్సులకు, క్రీస్తు దేవదూషణ చేస్తునట్టు అనిపించింది అందుకు చంపాలని తలంచారు (ఈ భాగాన్ని యోహాను 10:31, 33తో పోల్చి చూడు). "కాబట్టి వారు ఆయన మీద రువ్వుటకు రాళ్లు ఎత్తిరి[20] గాని యేసు దాగి దేవాలయమునుండి బయటికి వెళ్లి పోయెను" (యోహాను 8:59).[21] ఆయన జన సమూహంలోనికి అడుగు పెడితే, వెంటనే ఆయన అభిమానులు ఆయన చుట్టు మూగియుండవచ్చు. ఏదియేమైనా, "ఆయన గడియ యింకను రాలేదు గనుక" మరోసారి దేవుని కరుణాహస్తాన్ని బట్టి ఆయన కాపాడ బడ్డారు (20 వ.).

తేటైన తారతమ్యాలను సూచించడానికిగాను, “చీకటి వెలుగులంత” వ్యత్యాసమైనవని అన్నట్టు ప్రభువైన యేసుకును ఆనాటి మత అధికారులకును చీకటి వెలుగులంత వ్యత్యాసముంది. నేడును ప్రభువుకును “శిష్యులను తమవెంట ఈడ్చుకొనిపో”యే మత నాయకులకును మధ్య అంతే వ్యత్యాసముంది (అపో. 20:30). త్రోవనుండి తొలిగి పోయేలా నడిపింపబడకండి. క్రీస్తు యొక్కయు ఆయన అపొస్తలుల యొక్కయు ఉపదేశాన్ని మాత్రమే ఆలకించు, వాటికి బదులుగా వచ్చేవాటిని అంగీకరించవద్దు.

## వేరొక ప్రభువును అంగీకరింపకు (యోహాను 9:1-41)

యేసు దేవాలయాన్ని విడిచి వెళ్లిన తరువాత, “ఆయన మార్గమున పోవుచుండగా పుట్టు గ్రుడ్డియైన యొక మనుష్యుడు కనబడెను” (1 వ.). అతడు భిక్షగాడు (8 వ.). భిక్ష మడగడానికి అనుకూలమైన స్థలం స్త్రీల ఆవరణమునకు ప్రాధానమైన ముఖద్వారము ఎదుట (అపో. 3:2), అక్కడే క్రీస్తు ప్రభువు బోధిస్తూ ఉండింది (యోహాను 8:20).[22] అంటే, ప్రభువు తన ప్రాణంకొరకు తప్పించుకొని పోతూ ఉండగా, ఆయన గుడ్డివానిని బాగుచేయడానికి సమయం తీసికొన్నారన్న మాట (యోహాను 9:6, 7).[23]

ఆ స్వస్థత సబ్బాతు దినాన జరిగింది (14 వ.). ఇది మరొక సబ్బాతు వితర్కానికి దారి తీసింది.[24] అయితే, ఈ సారి మాత్రం, విమర్శలో ఎక్కువ భాగాన్ని ఎదుర్కొంది ప్రభువైన యేసు కాదు, స్వస్థపరచబడినవాడే.[25] కనికరం లేకుండా అధికారులతనిని ప్రశ్నించారు. అయినా, అతని ఒప్పుదలలో మాత్రం ఏ చలనము కలుగలేదు, సమాజమందిరంలోనుండి వెలివేయబడినా అతడు చలించలేదు. తరువాత, ప్రభువు అతనికి కనబడి వానికి తన్నుతాను బయలుపరచుకొన్న తరువాత – “ప్రభువా, నేను విశ్వసించుచున్నానని చెప్పి ఆయనకు మ్రొక్కెను” (38 వ.).

యేసునందు విశ్వాసము కలిగించడానికి ఆకర్షణీయమైన ఈ కథను యోహాను దాఖలు చేశాడు (యోహాను 20:30, 31). ఏదియెలాగున్నా, యోహాను 9:39–41లోని పరిణామం – భౌతికమైన ఆత్మ సంబంధమైన గుడ్డితనపు తారతమ్యాన్ని సూచించడానికి ఉపయోగించబడింది. యేసును మెస్సీయగా అంగీకరించ నిరాకరించినవారు దీన్ని గ్రహించలేదు, అయితే వారు ఆత్మ సంబంధమైన అంధులై ఉన్నారు. పాపం, అవివేకం, పరపక్ష ద్వేషమనే అంధకారంలో తొట్రిల్లుచూ ఉన్నారు.

నేడు “ప్రభువులనబడినవారు” అనేకులున్నా (1 కొరింథీ. 8:5) మనకు ప్రభువు నిజంగా ఒక్కడే (ఎఫెసీ. 4:5). తక్కిన వారందరు “గ్రుడ్డివారైయుండి గ్రుడ్డివారికి త్రోవ చూపువారు. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురుగదా” (మత్తయి 15:14). బదులుగా వేరొకని అంగీకరించకు!

## మరి ఏ యితర నాయకుని అంగీకరించకు (యోహాను 10:1-21)

ఆత్మసంబంధమైన వారి గుడ్డితనాన్ని గూర్చి ప్రభువు మాట్లాడిన తరువాత (యోహాను

9:40, 41), వెంటనే ఆయన గొర్రెల మంచి కాపరియైయున్నట్టు చర్చనారంభించారు. 1 నుండి 5 వచనాల వరకు "మంచి కాపరి యొక్క ఉపమాన" మనేది ఉంది (KJVలో 6వ వచనం చూడు). క్రొత్త నిబంధనలో "ఉపమానము" అనేది ఎలా వాడబడిందో అంతవరకు దీనిని ఉపయోగించితే అంగీకారంగానే ఉంటుంది.[26] ఉపమానం అనడానికి యోహాను యిక్కడ *parabole* అనే గ్రీకు పదాన్ని వినియోగించలేదు. బహు సాధారణమైన *paroimia* పదాన్ని ఉపయోగించాడు, దాని భావం "త్రోవ ప్రక్కన" అనేది. మామూలుగా వాడని భాషను యిక్కడ ఉపయోగించాడు, సాంకేతికంగా వాడినట్టున్నాడు.[27]

క్రీస్తు యొక్క ఉదాహరణను అభినందించడానికి, తన దినాల్లో గొర్రెలకు చూపే భద్రత సూచింపబడినట్టుంది.[28] పగటి వేళ కాపరులు గొర్రెలను పొలములో గుమికూడ్చుతారు. రాత్రులందు సహజంగా గొర్రెల దొడ్డిలో ఉంచుతారు. దీనికి పై కప్పు ఉండదు; కాని ఒకే ద్వారం ఉంటుంది, కొన్ని సార్లు కొన్ని మందలు ఒకే దొడ్డిలో ఉంచి ఒక "ద్వారపాలకుని" ఆధీనంలో ఉంచుతారు.[29] ఉదయమున, ఆ ద్వార పాలకుడు ద్వారం తెరిచి గొర్రెలను వెలుపలికి పంపుతాడు. కాపరి పిలిచినప్పుడు అతని గొర్రెలు అతని వద్దకు వస్తాయి; కాపరి స్వరం ఎలాగుంటుందో ప్రతి గొర్రెకు తెలుసు. గొర్రెల క్షేమాన్ని, సహజంగా కాపరి అక్కరతో చూస్తాడు; అయితే, ప్రతి వృత్తిలో సహజంగా నిజమైయున్నట్టు, కొందరైతే గొర్రెల సొంతగాని యొద్దనుండి జీతం పుచ్చుకొనుటయందే అక్కర కనుపరుస్తారు.

ఈలాటి వివరాలను వినియోగించుకొని, తన్ను వెంబడించేవారిపట్ల క్రీస్తు ఎట్టి ప్రేమ, అక్కర కలిగియుంటారో సూచించే శక్తివంతమైన పాఠాన్ని ప్రభువు బోధించారు. అంతేగాక తనకునూ ఆత్మ సంబంధంగా దేవుని కాపరులు అని చెప్పుకొనేవారికినీ గల తారతమ్యాన్ని చూపడానికి ఆయన దీన్ని ఉపయోగించుకొన్నారు.[30]

## దేవుని అంగీకారం పొందిన నాయకుడు

యోహాను 10లో క్రీస్తు తానే గొర్రెల దొడ్డికి ద్వారమైయున్నట్టు తన్ను తాను సూచించుకొంటున్నారు (7, 9 వచనాలు). గొర్రెల కాపరియని కూడా తన్నుతాను పోల్చుకున్నారు (11, 14 వచనాలు). ఆయన రెండు మాత్రమే గాక యింకను ఎక్కువైయున్నారు. ఆయన ఏమైయున్నారో వివరించడానికి ఏ పోలికలు కూడా చాలవు.

"నేను ద్వారమును" అని ప్రభువు చెప్పినప్పుడు (7, 9 వచనాలు), తండ్రిని చేరడానికి తాను మాత్రమే మార్గమైయున్నట్టు స్పష్టం చేశారు (యోహాను 14:6 చూడు). లోపలికి వెళ్లి బయటకు రావడం అనేది క్షేమము భద్రత అనే వాటికి సూచనలైయున్నాయి. స్వాతంత్ర్యానికి, సమృద్ధికి ఆయన మాత్రమే మార్గమైయున్నారు. (గొర్రెలు దొడ్డిలోనికి వస్తాయి. వెలుపల పచ్చికలోనికి వెళ్లతాయి).[31]

గొర్రెల మంచి కాపరిగా చిత్రింపబడినందున ఎక్కువమంది ఈ లేఖన భాగాన్ని యిష్టపడతారు (11, 14; 2వ వచనం చూడు). కాపరిగా క్రీస్తు తన గొర్రెల నెరుగుతారు, తన గొర్రెలు ఆయనను ఎరుగుతాయి (14 వ.). శాంతికరమైన జలములయొద్దను, నీతి మార్గములలోను ఆయన తన గొర్రెలను నడిపిస్తారు (13 వ.). ఆయన గొర్రెలు

ఆయన శబ్దాన్ని వింటాయి. అవి ఆయనను వెంబడిస్తాయి (యోహాను 10:3, 4). తన ఆలోచన లేక అక్కర తన క్షేమం గురించి కాదు, ఆయన గొర్రెల కొరకే (10 వ.).[32] ఆయన వాటిని కాపాడుతారు (12ఎ వచనంలో యిది నిక్షిప్తమై ఉంది) వాటికొరకు తన ప్రాణాన్ని సయితం పెడతారు (11, 17, 18 వచనాలు).

17, 18 వచనాలకు సంబంధించి, John Franklin Carter యిలా వ్రాశాడు: "ఎంత యిష్ట పూర్వకంగా ఆయన మరణించారో లేదా తిరిగి ఆయన జీవించడానికి చాలినంత శక్తి ఎక్కడనుండి వచ్చిందో బైబిల్లో యింత తేటైన ప్రతిపాదన మరి ఎక్కడను కన్పించదు."[33] ఈ వచనాలను నీ బైబిల్లో గుర్తు పెట్టుకొవచ్చు. క్రీస్తు అప్పగింత, తీర్పు, మరణము అనేవి చదివేటప్పుడు వాటిని నీ మనసులో ఉంచుకో. ఆయన దానినుండి తప్పించుకొనకుండునట్లు ఆయన సిలువ మరణం, న్యాయం, తప్పుత్రోవ పట్టినందున కలిగిందని చింతపడనక్కర లేదు. అది ఆయన తాను గొర్రెలకొరకు యిష్టపూర్వకంగా తన్నుతానే అర్పించుకొన్న బలి!

16వ వచనంలోని ప్రభువు మాటలకు మనం ఆనందించాలి "ఈ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలును నాకు కలవు; వాటిని కూడ నేను తోడుకొని రావలెను, అవి నా స్వరము వినును, అప్పుడు మంద ఒక్కటియు గొఱ్ఱెల కాపరి ఒక్కడును అగును." "ఇతర గొఱ్ఱెలును" – అనేది అన్యజనులను సూచించేది. మరోవిధంగా చెప్పాలంటే, ఈ పాఠం చదివే నీవంటివారు! క్రీస్తు సమస్త మనుష్యులను ప్రేమిస్తారు; ఆయన మనుష్యులందరికొరకు తన ప్రాణమునర్పించారు. ఆయన సార్వత్రిక కాపరి!

## స్వార్థం కొరకు పనిచేసే నాయకులు

ప్రభువు త్యాగ శీలానికీ తమ స్వార్థంకొరకు పని చేసే ఆనాటి మతనాయకులకూ తారతమ్యం చూపబడింది. వారు యూదులపై దేవుని కాపరులుగా ఉండవలసినవారు, అయితే వారు తమ పనిలో భయంకరంగా తప్పిపోయారు (యెహెజ్కే. 34:1–6; యిర్మీయా 33:1–6; జెకర్యా 11:4–11; మత్తయి 9:36; మార్కు 6:34).

- కాపరులుగా దేవుని చిత్తాన్ని జరిగించడానికి ఆతురత పడేదానికి బదులు,[34] వారు దొంగలును దోచుకొనువారునై యున్నారు – దొడ్డిలోనికి వేరొక విధంగా ప్రవేశించ జూచేవారు, వారి జేబులు నింపు కొనడం లోనే ఆసక్తి చూపువారునై యున్నారు (యోహాను 10:1, 8).
- గొర్రెలను ఎరిగిన కాపరులుగా వారియందు వ్యక్తి గతమైన శ్రద్ధ కనుపరచువారై యుండడానికి బదులు, వారు పట్టించుకోని పరాయివారుగా ఉండిపోతారు (యోహాను 10:5).
- గొర్రెలను కాపాడుటలో అపాయాన్ని సయితం ఎదుర్కొనడానికి యిష్టపడే కాపరులుగా ఉండడానికి బదులు (1 సమూ. 17:34–37), వారు తమ సొంత క్షేమమును గూర్చి శ్రద్ధ చూపువారైయున్నారు. మానసికంగా వారికి "బాడుగకు తెచ్చిన – చెయ్యి" ఉంటుంది.[35] తమ జీత బత్తెముల మీదనే

అక్కర చూపుతారే గాని, గొర్రెల యొక్క క్షేమం మీద కాదు (యోహాను 10:11, 12).

నేటి ప్రపంచం తమకు సేవచేసికొనే మత నాయకులచే నింపబడింది. వారి యొద్ద నుండి రాబడి పొందదమందు మాత్రమే శ్రద్ధగలిగియుంటారు, మోసపోవద్దు. నిజమైన కాపరి “ప్రధాన కాపరి” (1 పేతురు 5:4), “మంచి కాపరి” (యోహాను 10:11, 14) యేసు క్రీస్తే,[36] ఆయన స్థానంలో వేరెవ్వరినీ అంగీకరించకు.

## ముగింపు

మనము ఏ యితర వెలుగును అంగీకరింపకూడదు. మరి ఏ యితర వెలుగైనా చీకటిని మాత్రమే తెస్తుంది. ఏ యితర ప్రభువును మనం అంగీకరించ కూడదు. ఏ యితర ప్రభువైన తనకు తాను సేవచేసికొనేవాడే. మనం మరి ఏ యితర నాయకుని అంగీకరించకూడదు. ఏ యితర నాయకుడైనా మనలను తప్పు త్రోవలలోనికే నడిపిస్తాడు. ప్రభువైన యేసును మాత్రమే వెంబడించు. ఆయనకు బదులు ఎవడూ అవసరముండడు!

తాను వెలుగును, ప్రభువును, నాయకుడను అన్నట్టు క్రీస్తు చెప్పుకొన్నప్పుడు వినినవారు విభాగింపబడ్డారు (యోహాను 10:19). “వారిలో అనేకులు – వాడు దయ్యము పట్టినవాడు, వెఱ్ఱివాడు; వాని మాట ఎందుకు వినుచున్నారనిరి.” మరి కొందరు–ఇవి దయ్యము పట్టిన వాని మాటలు కావు; “దయ్యము గ్రుడ్డివారి కన్నులు తెరువగలదా” అనిరి (యోహాను 10:21). యేసును గూర్చి ప్రతి వ్యక్తి తన సొంత నిర్ణయం చేసికోవాలి, ఆయన నీ వెలుగుగా, నీ ప్రభువుగా, నీ నాయకునిగా అంగీకరించుమని నా ప్రార్థన.

ఆయనను మన వెలుగుగా, ప్రభువుగా, నాయకునిగా ఎలా అంగీకరిస్తాం, ఏ విధమైన అలంకారమైనా ఉపయోగించు, కావలసినవన్నీ ఒకే విధమైనవి:

- మనం ఆయన మాటలను ఆలకించాలి (యోహాను 10:3–5, 16).
- మనం ఆయనయందు విశ్వాసముంచాలి (యోహాను 8:24; 9:38).
- మనం ఆయనను వెంబడించాలి (యోహాను 10:4; 8:12) ఆయన చిత్తం జరిగించాలి (యోహాను 8:31, 52).[37]

“శ్రేష్ఠమైన గొర్రెలంటె, ఎక్కడ గొప్ప మేత భూములున్నాయో లేక హానికరమైన జంతువులున్నాయో ఎరిగినవి కావు. శ్రేష్ఠమైన గొర్రెలంటే కాపరి తమకు ఎంతగా అవసరమో ఎరిగినవే” యని ఒక వ్యక్తియన్నాడు.[38] మంచి కాపరి అవసరమని నీవు ఎరిగియున్నట్టయితే – నేడే ఆయన యొద్దకు రమ్ము – అను దినము ఆయనను వెంబడించుము!

## నోట్సు

యేసు “లోకమునకు వెలుగు” అనే ప్రసంగం చేయవచ్చు (see James Burton Coffman, *Commentary on John* [Austin, Tex.: Firm Foundation Publishing House, 1974], 233-34). “క్రీస్తు జీవితం, 4లో” యోహాను 9 మీద ప్రసంగం ఉంది. “మంచి కాపరి” అనే ప్రసంగం చేయవచ్చు.

“నిజంగా ఆయన ఎవరు?” అనే ప్రసంగం చేయడానికి యోహాను 7:25; 8:53ను ఉపయోగించుకో “యేసు ఎవరని నీవు అనుకొంటున్నావు?” అంటూ నీ శ్రోతలను ప్రశ్నించు.

యోహాను 9:25లోని గుడ్డివాని మాటలంటే నాకు యిష్టం … ఒకటి మాత్రము నేనెరుగుదును, “నేను గుడ్డివాడనై యుంటిని యిప్పుడు చూచుచున్నాను.” “ఒకటి మాత్రం నేనెరుగుదును” అనే దానిమీద ప్రసంగించవచ్చు. మనకు అంతా తెలియక పోవచ్చు – కాని ఈ సత్యాలు మనకు తెలుసు: దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు, మనకొరకు చనిపోవునట్లు తన కుమారుని పంపారు, వగైరాలు.

“కాపరియై యుండడమంటే అర్థమేమి?” అనే ప్రసంగాన్ని మంచికాపరి అనే భాగంలోనుండి పెద్దల కొరకు ప్రసంగించవచ్చు.

---

సూచనలు

[1]ఆలయ ప్రతిష్ఠ పండుగ సమయంలో యోహాను 9:1–10:21 వచ్చిందని కొందరు తలంచుతారు (యోహాను 10:20), అలా జరిగే అవకాశముంది. అయితే, యోహాను 9కిని పర్ణశాలల పండుగ అధ్యాయాలకును దగ్గరసంబంధముంది (యోహాను 7:13ను యోహాను 9:22తోను, యోహాను 8:12ను యోహాను 9:5తోను పోల్చి చూడు). [2]యోహాను 6:35; 8:12, 58; 10:11; 11:25; 14:6; 15:1లను చూడు. [3]మంచి కాపరి ఉదాహరణతో “నేనే ద్వారమును” అని ప్రభువు సూచించారు (10:7, 9). [4]దేవాలయములో స్త్రీల ప్రాంగణంలోనికి యూదుల్లోని స్త్రీలు పురుషులు వెళ్లవచ్చు. అను దినము రెండు సార్లు ప్రార్థించడానికి అది ప్రత్యేకమైన స్థలమైయుంది. [5]“యేసు మన కానుకలను చూస్తారు” అనేది “క్రీస్తు జీవితం భాగం 3లో” చూడు. [6]వివరణకు “జీవజలములు” అనే పాఠాన్ని చూడు. [7]H.I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 164-65. [8]“దేవునితో సమానుడు” తుఫానును సమకూర్చుట” అనే పాఠాలను రివ్యూ చేయుము. [9]పరిచయమైన దానిని ఉపయోగించు. [10]అపొస్తలుడు అంటే “పంపబడినవాడు” అని అర్థం. పన్నెండు మంది క్రీస్తు అపొస్తులులు, క్రీస్తు దేవుని అపొస్తలుడు.

[11]క్రీస్తును ఎలాగైనా చిక్కించుకోవాలనే ఆయన శత్రువులు ప్రయత్నం చేశారు. అయితే వారు చేయగలిగినంతా సబ్బాతును అతిక్రమించాడని చిల్లర మాటలు పలకడమే. [12]యోహాను 8:24లో నేను ఆయనని – అంటే, యేసు మెస్సీయ అని నమ్మడాన్ని గూర్చి సాధారణంగా వినియోగింపబడింది. అక్షరార్థంగా, “నేనే” am అని నమ్మమనియట! [13]“ఆయనను విశ్వసించుట,” “ఆయనయందు విశ్వాసముంచుట” అనే మాటమధ్య వ్యత్యాసముందని అనేకులు అంటారు. అయితే 30, 31ని వెంబడించినదై యుంది. [14]“యూదులు” అనే ప్రయోగం లేఖనంలోని ఈ భాగమందు యూదా మత నాయకులను సూచిస్తుంది. [15]సత్యము వారిని ధర్మశాస్త్రము యొక్క నియంతృత్వంనుండి, దానికి తగిలించిన మానవ పారంపర్యములన్నిటినుండి స్వతంత్రులుగా చేస్తుంది. ఆయన ఎవరు ఆయన ఏమి చేయ ఈ లోకానికి అరుదెంచారు అనే సత్యము ఈ పని జరిగిస్తుంది. [16]ఇశ్రాయేలీయులు చెప్పుకుంటున్న ఈ మాట వింతగా ఉంది – వారు ఐగుప్తులో దాసులు బబులోను మాదీయ పారశీక దేశంలో – ప్రస్తుతం రోములో కూడ వారు నిజానికి దాసులే. [17]పాపమునకు దాసుడు అనే ప్రభువు ప్రతిపాదన క్రొత్త నిబంధనలోని యితర భాగాలలో కూడ ప్రతిధ్వనించింది (రోమా 6:16–18). [18]అపవాదిని, వాని పనిని గూర్చి బహుగా క్లుప్తీకరించిన బైబిలు ప్రతిపాదనలు యోహాను 8:44లో ఉన్నాయి. [19]యూదులు యేసును

సమరయుడని పిలిచినప్పుడు, ఆయన సమరయలో పుట్టి పెరిగిన వాడని వారి భావం కాదు. యూదులు సమరయ్యులను ద్వేషిస్తారు గనుక, సమరయుడని ఆయనను పిలిచి అవమానం చేయబూనారు. [20]దేవాలయములో వారు ఎలా రాళ్లు రువ్వ చూచారు? అక్కడికి రాళ్లు ఎక్కడనుండి వచ్చాయి? ఇక్కడ కొన్ని ఆలోచనలున్నాయి: (1) ముందుగా దేవాలయపు నేలపైనున్న దుమ్ములో ప్రభువు తన వ్రేలితో వ్రాశారు (యోహాను 8:6, 8). నేల కూలిపోయిన వస్తువులు చేరిన కుప్ప అయ్యుండవచ్చు. (2) క్రీ. పూ. 20లో దేవాలయాన్ని తిరిగి కట్టడానికి హేరోదు పూనుకున్నాడు, అది కొనసాగుతునే ఉంది. ఏ కట్టడపు స్థలమైన రాళ్లు రప్పలతో ఉంటుంది. (3) నాయకులు సిద్దపడే వచ్చియుండవచ్చు – వారి చేతులు, వస్త్రాలు రాళ్లతో నింపుకొని.

[21]KJV మరికొన్ని పదాలను చేర్చుతుంది, అందుచేత ప్రాథమిక అర్థం మారలేదు. [22]కానుకల పెట్టలుండే స్త్రీల ప్రాంగాణంలో భాగమైయుటుంది. [23]యోహాను 8:59 సంభవం తరువాతనే ఎప్పుడో ఒక సమయంలో ఆ స్వస్థత జరిగియుండవచ్చు. [24]ముందటి వాగ్వావాదాలు మత్తయి 12:1–14; యోహాను 5:1–47ల్లో చూడవచ్చు. [25]నేను గుడ్డివాడనై ఉంటిని, యిప్పుడు చూచు చున్నాను" అనే పాఠం చూడు. [26]"ఆయన అనేకమైన ఉపమానములతో మాట్లాడెను" అనేపాఠం చూడు. యోహాను 10:1–5 దృష్టాంతం. ఉపమానం పోలిక యొక్క వివరణయై ఉంది. దృష్టాంతం రూపకమును వివరించునది. ఉపమానం ఒక సత్యాన్ని బోధిస్తుంది, దృష్టాంతం అనేకమైన వాటిని బోధిస్తుంది. [27]ఈ పదం యోహాను 16:25, 29; 2 పేతురు 2:22ల్లో కూడా చూడవచ్చు. [28]గొర్రెలపై అక్కరను గూర్చి నేటి దినాలలోను, క్రీస్తు దినాలలోను ఉన్న వ్యత్యాసాన్ని వివరించు. [29]యోహాను 10:3 అతన్ని ద్వార పాలకుడు అని అంది. [30]ఈ భాగాన్ని వివరించు.

[31]లోపలికి పోవుచు వెలుపలికి వచ్చుచు అనే వాటిని ఎక్కువగా నొక్కకూడదు. [32]యోహాను 10:10 చివరి భాగం – యేసు లోకానికి ఎందుకు వచ్చాడో తెలిపే గొప్ప ప్రతిపాదనయైయుంది: ఆయన మనకు సమృద్ధియైన జీవాన్ని తెచ్చారు. [33]John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* (Nashville: Broadman Press), 210. [34]దేవుని అంగీకారం పొందిన ఒక్క ద్వారం గుండా మనం ప్రవేశించడం దేవుని చిత్తం. [35]దాదాపు కాపరులలో ఎక్కున మంది జీతానికి పని చేసేవారే. అయినా, ఎక్కువ మందికి గొర్రెల క్షేమం వారి హృదయ పూర్వకపు కాంక్షగా ఉంది. కొందరు మాత్రం వారు పొందే డబ్బు కోసం పని చేస్తు, అపాయం రాగానే పారిపోతారు. యూదామత నాయకులు అట్టివారని ప్రభువు భావం. "జీతగాడు" అని ఉంటుంది. – ఇది నేడు సువార్తికులకు పెద్దలకు వర్తింప చేయవచ్చు – వారి పనిలో (లూకా 10:7; 1 కొరింథీ. 9:7–11; 1 తిమోతి. 517, 18), అయితే పెద్దలుగాని సువార్తికులు గాని డబ్బు కొరకు పనిచేయ కూడదు. [36]స్థానిక సంఘు పెద్దలు "ప్రధాన కాపరి" క్రింద ఉన్న కాపరులు (1 పేతురు 5:1–4) వీరు మందను కాయాలి (అపో. 20:28–31). అంటే వారు ప్రధాన కాపరికీ ఆయన మాటకూ లోబడి ఉండాలి. [37]పాపి మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందడం ద్వార దేవుని చిత్తమును ఎలా జరిగించవచ్చునో తెలియజేయి (మార్కు 16:15, 16; అపో. 2:38), తప్పిన క్రైస్తవుడు ఎలాగు పునరుద్ధరింపబడాలో (అపో. 8:22; యాకోబు 5:16; 1 యోహాను 1:9) చెప్పు. [38]Paul Brownlow, *A Shepherd's Heart,* quoted in *The Central Concern,* weekly bulletin of the Central church of Christ, Cleburne, Tex. (20 April 2000): 2.

# సిలోయము కోనేరు

## హుగో మెక్కార్డ్

మే 1971లో నేను యెరూషలేములో, తొలిచిన తోవగుండా, మొలలోతు నీళ్లలో మెల్లగా నడిచి పోయాను. ఈ నీళ్లు "గిహోను కాలువనుండి" వస్తున్నాయి (2 దిన. 32:30) – ఓఫెల్ తూర్పు వైపున ఉన్న నీటి బుగ్గనుండి అవి ఆరంభమయ్యాయి. నా దారి ఓఫెల్ పర్వతం యొక్క పడమటి భాగం. అక్కడనుండి సిలోయము కోనేటి నీళ్లు వస్తున్నాయి. నా హోటల్ రూముకు తిరిగి వెళ్లేటప్పుడు నీళ్లతో తడిసిపోయాను, అయితే నేను బాగా ఉల్లాసం పొందాను.

### హిజ్కియా – సిలోయము కోనేరు

క్రీ.పూ. 727–698 వరకు ఇరవై తొమ్మిది ఏండ్లకాలం యూదా రాజైన ఆహాజు కుమారుడైన హిజ్కియా పరిపాలించాడు (2 రాజులు 18:1, 2) "గిహోను" అనే ఊట యెరూషలేమునకు వెలుపల ఉంది. శత్రువు పట్టణంపై దండెత్తితే, ఆ ఊట నీళ్లు పట్టణంలో ఉండాలని హిజ్కియా కోరాడు. "బహు జనాలు పోగై అష్షూరు రాజులు రానేల? విస్తారమైన జలములు వారికి దొరకనేల?" అని రాజైన హిజ్కియాయు ప్రజలును అడిగిరి (2 దిన. 32:4).

హిజ్కియా "కొలను త్రవ్వించి కాలువ వేయించి పట్టణములోనికి నీళ్లు రప్పించిన దానిని గూర్చి" 2 రాజులు 20:20లో మనకు కన్పిస్తుంది. హిజ్కియా తన పట్టణమును దిట్టపరచుకొని దాని మధ్యకు అతడు నీళ్లను రప్పించినట్టును, ఇనుముచే బండను తొలుచుటచే ఆ నీటి బావిని చేసినట్టును అపొక్రిఫలో ఉంది (Ecclesiasticus 48:19). అతని పనివారు ఇనుప పనిముట్లతో సున్నపు రాయనుండి ఓఫెల్ పర్వతంగుండా త్రోవను తొలిపించాడు. అప్పుడు హిజ్కియా గిహోను కాలువకు ఎగువను కట్టవేయించి నీటిని ఆపివేయించాడు (2 దిన. 32:20) మరియు నీళ్లను పట్టణంలోనికి తెచ్చాడు (2 రాజులు 20:20). అక్కడ నీటికి ఆనకట్టవేసేటప్పటికి సిలోయము కోనేరు తయారయ్యింది.

సిలోయము కోనేరు తయారైన విధము పాత నిబంధన నుండియు Ecclesiasticus అనే పుస్తకం నుండియు తేటగా ఉన్నా, 2,500 సంవత్సరాలు సేక్యూలర్ హిస్టరీ దాని విషయమై ప్రస్తావించలేదు. ఏదియెలాగున్నా, 1880లో, ఒక అరబ్బుల బాలుడు, కొలనులో ఆటలాడుకుంటూ, ఓఫెల్ పర్వతంలోనికి ఉత్తరాన ద్వారమున్నట్టు గుర్తించాడట. తొలువ బడిన దారిని గూర్చిన అతని సమాచారం, దివిటీలతో పండితులను అక్కడికి త్వరలో తోడుకొని వచ్చింది. వారువచ్చి తొలువబడిన దారి గోడ మీద రాతను కనుగొన్నారు, ఆమ్లముతో ఆ అక్షరాలను శుద్ధి చేసి నొక్కులను చేశారు. క్రీ.పూ. 8వ శతాబ్దపు హెబ్రీ అక్షరాలు కనబడడంతో పండితుల కండ్లు వెంటనే జిగేల్లుమన్నాయి. ఈ సందులో గుండా (గిహోను నీళ్లను) దావీదు పురములోనికి హిజ్కియా తెప్పించినట్టు పండితులు ఒప్పింపబడ్డారు ( 2 దిన. 32:30).

ఎంతో ఉత్సాహం పొందిన ఒక ప్రత్యక్ష సాక్షి తొలువబడిన ఆ దారి గోడమీద యిలా వ్రాశాడు: "దాని గుండా రంధ్రం చేసిన ఆ దినాన ... వెయ్యిన్ని రెండు వందల మూరల నీరు కొలనులోనికి ప్రవహించాయి."[1]

గిహోను ఊటనుండి తొలచిన దారిగుండా సిలోయము కోనేటికి నడిచి రావడం బైబిలు ఖచ్చితమైనదని యాత్రికులకు తెలుపుతుంది.

## యేసు-సిలోయము కోనేరు

నేటికిని, యెరూషలేములో యాత్రికులకు సిలోయము కోనేరు చూపించబడుతుంది. యేసు ఒక రోజున ఉమ్మితో చేసిన బురదను గుడ్డివాని కన్నుల మీద వ్రాసి, "సిలోయము కోనేటికి వెళ్లి అందులో కడుగుమని చెప్పెను" (యోహాను 9:7వ). ఎలాగో ఆ గుడ్డివాడు ఆ కోనేటిని కనుగొన్నాడు. అతడు తన కండ్లను కడుగుకొని "చూపు పొందినవాడై వచ్చెను" (యోహాను 9:7).

ఆ గుడ్డివాడు చూడగలుగునట్టు ఆ నీటిలో ఏదైనా శక్తి ఉన్నదని ఎవరును తలంచరు. అలాగే, పాపములను కడిగి వేయుటకు బాప్తిస్మమనే నీళ్లలో ఏ శక్తియు లేదు. నీటికే అలాటి శక్తి ఉన్నట్టయితే, తన రక్తముతో పాపములు కడుగునట్లు క్రీస్తు సిలువలో చనిపోవడం అర్థరహితమై యుండేదే (మత్తయి 26:28; ప్రకటన 7:14). సిలోయము కోనేటిలో తన కండ్లు కడుగుకొనుటకు గుడ్డివాడు నిరాకరించియుండి ఉన్నట్టయితే, అతడు గుడ్డివాడుగానే నిలిచియుండేవాడు. అలాగే, ప్రధాన పాపిని అని చెప్పకొన్న పౌలు తానే బాప్తిస్మం పొంద నిరాకరించినట్టయితే, అతడు దోషిగా మిగిలియుండేవాడే (1 తిమోతి. 1:15; KJV అపొ. 22:16).[2]

---

సూచనలు

[1]J. McKee Adams, *Ancient Records and the Bible* (Nashville: Broadman Press, 1947), 203. According to Adams, the "actual measured distance is 1,740 feet." [2]ఈ సమాచారంలో ఎక్కువ భాగం Hugo McCord, *Bible Lands & Sacred History* (Nashville: 20th Century Christian, n.d.), 19–21 పేజీల్లో.